ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ అన్ని నియోజకవర్గాలలో విజ్ఞాన్ పత్రికకు విలేఖరులు కావలెను ఫోన్ నెం. 9951775293

VIGNAN PATRIKA

APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 95 ఛీఫ్ ఎడిటర్.. కలికి ఉదయ్ కుమార్ రెడ్డి, పేజీలు : 08, వెల రూ. 1/- బుధవారం - 06 - మే - 2026

## వారు ఇంకా తగిన మూల్యం చెల్లించుకోలేదు



- తేడా వస్తే మళ్లీ దాడులు తప్పవని హెచ్చరిక!
- ఇరాన్ 'శాంతి' ప్రతిపాదనలపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు..
- ఇరాన్ పంపిన నూతన ప్రతిపాదనల సారాంశం తనకు అందిందని, అయితే వాటిలోని ఖచ్చితమైన పదజాలం కోసం ఎదురుచూస్తున్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు.

ఇరాన్ పంపిన నూతన ప్రతిపాదనల సారాంశం తనకు అందిందని, అయితే వాటిలోని ఖచ్చితమైన పదజాలం కోసం ఎదురుచూస్తున్నానని అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

## దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు



- దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. శనివారం జరిగిన దాడుల్లో ఏడుగురు చనిపోయారు.
- హెజ్‌బొల్లా, ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నా పరస్పర దాడులు ఆగకపోవడం గమనార్హం. మిగతా 2లో



## శస్త్రచికిత్స తర్వాత తొలిసారి బయటకొచ్చిన పవన్ కల్యాణ్

- దివంగత మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావుకు నివాళి
- హైదరాబాద్‌లో నాదెండ్ల చిత్రపటానికి పుష్పాంజలి
- మంత్రి నాదెండ్ల మనోహర్, కుటుంబ సభ్యులకు పరామర్శ మిగతా 2లో

# విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రం గెజిట్..

## చిరకాల స్వప్నం నెరవేరిందన్న సీఎం చంద్రబాబు

- ★ విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌పై గెజిట్ విడుదల
- ★ ఏపీ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందన్న సీఎం చంద్రబాబు
- ★ ప్రధాని మోదీ, రైల్వే మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ముఖ్యమంత్రి
- ★ 2026 జూన్ 1 నుంచి అధికారికంగా జోన్ కార్యకలాపాలు ప్రారంభం
- ★ ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇది దోహదపడుతుందని ఆశాభావం



వివరాలు 2లో..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నమైన విశాఖపట్నం రైల్వే జోన్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ

## ధాన్యం కొనుగోలు చేయడంలో రేవంత్ ప్రభుత్వం ఫెయిల్



- రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫెయిల్ అయిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు.
- జిల్లాలోని మల్లారం వద్ద సిద్దిపేట-కరీంనగర్ రాజీవ్ జాతీయ రహదారిపై ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేస్తూ రైతులకు మద్దతుగా హరీశ్ రావు ధర్నా నిర్వహించారు.
- వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు ధర్నాలు చేస్తున్నారని తెలిపారు. మిగతా 2లో

## దేశ రాజకీయ ముఖచిత్రం నుంచి ఆ పార్టీ కనుమరుగవుతోంది

దేశంలో కాంగ్రెస్ పని ఖతమైంది.. బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
కాంగ్రెస్ ఇక ఎప్పటికీ అధికారంలోకి రాదన్న బండి సంజయ్
కీలక బిల్లులను వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని వ్యాఖ్య
ఉత్తరాది, దక్షిణాది అంటూ ప్రజల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలకు కాలం చెల్లింది: బండి సంజయ్
ఎన్నికల ఫలితాలు రేవంత్, స్టాలిన్ కు చెంపపెట్టు అన్న బండి సంజయ్
రాబోయే రోజుల్లో అన్ని రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్లు రాబోతున్నాయని ధీమా
పీఎంజే జ్యువెలరీ దుకాణంలో కాల్పుల ఘటనను ఖండించిన కేంద్ర మంత్రి



ఐదు రాష్ట్రాల్లో వెలువడుతున్న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఇవాళ ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇక ఎప్పటికీ అధికారంలోకి రాదని, ప్రజలు కాంగ్రెస్‌ను పూర్తిగా తిరస్కరించారని అన్నారు. దేశ రాజకీయ ముఖచిత్రం నుంచి హస్తం పార్టీ కనుమరుగవుతోందని, ఆ పార్టీ మళ్లీ అధికార పీఠం మిగతా 2లో

## జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

- ★ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు
- ★ సోమవారం జవహర్ నగర్ డంపింగ్ జేఏసీ సభ్యులు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కలిసి సమస్య ను వివరించారు.
- ★ వారి సమస్యలు విన్న అనంతరం సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ నెల 15 వరకు పూర్తి స్థాయి నివేదిక కావాలని ఆదేశించారు.
- ★ మే 15 తర్వాత అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు ఏలాంటి పరిష్కారం చూపాలి త్వరలోనే నూతనంగా ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డులపై అఖిలపక్ష సమావేశంలో అభిప్రాయాలు తీసుకోవాలని ఆదేశించారు.

**ప్రభుత్వానికి కళ్లు, చెవులు విప్ లే : సీఎం రేవంత్ రెడ్డి**

**ఒక రోజు విప్ లకు అందుబాటులో ఉంటా**

**ప్రసార మాధ్యమాలను ఉపయోగించుకోండి**



మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.సోమవారం జవహర్ నగర్ డంపింగ్ జేఏసీ సభ్యులు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిగతా 2లో

## సీఎం రేవంత్ రెడ్డికి నిరుపేద వర్గాలు అంటే కక్ష



- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిరుపేద వర్గాలు అంటే ఎందుకు కక్ష అని, రాజ్యాంగ నిబంధనలు పాటించడం నీ బాధ్యత కదా, విద్యా,వైద్యం రాజ్యాంగంలో ప్రాథమిక హక్కు అని బీఆర్ఎస్‌ప్రధాన కార్యదర్శి టి.జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.
- ఆర్థిక వెనకబాటు తనంలో ఉన్న విద్యార్థులకు అండగా ఉండేందుకు ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ఆర్ ఫీజు రియంబర్స్‌మెంట్ పథకం తీసుకొచ్చారని దాని ఎందుకు కొనసాగించడం లేదని నిలదీశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిరుపేద వర్గాలు అంటే ఎందుకు కక్ష అని, మిగతా 2లో

## రాజకీయ చరిత్రను తిరగరాసేందుకు కొత్త శక్తులు అవసరం

**తమిళనాడు ఫలితాలపై కవిత ఆసక్తికర వ్యాఖ్యలు**

- ఈ విషయాన్ని తమిళ ప్రజలు నిరూపించారన్న కవిత
- ఈ దేశానికి తమిళ ప్రజలు ఒక సంకేతం పంపించారని వ్యాఖ్య
- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సరళిపై తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోషల్ మీడియా వేదికగా స్పందించారు.



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సరళిపై తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోషల్ మీడియా వేదికగా స్పందించారు. మిగతా 2లో

## ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకే ముందు మూడు మార్గాలు!

**తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో హంగ్ ఫలితాలు**

తమిళనాట రాజకీయ ఉత్కంఠ..
108 సీట్లతో అతిపెద్ద పార్టీగా తమిళగ వెట్రి కళగం (టీవీకే)
మెజారిటీకి 10 సీట్ల దూరంలో నిలిచిన టీవీకే
ప్రభుత్వ ఏర్పాటుకు మూడు ప్రత్యామ్నాయాలపై ఆ పార్టీ కసరత్తు
చిన్న పార్టీలు, ఏఐఏడీఎంకే మద్దతు కోసం ప్రయత్నాలు



తమిళనాడు: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్కంఠభరిత ఫలితాలు వెలువడ్డాయి. 234 స్థానాలున్న అసెంబ్లీలో ఏ పార్టీకీ స్పష్టమైన మిగతా..2లో

## కవిత నన్ను రూ.10 కోట్లు అడిగింది



- కల్వకుంట్ల కవిత పెట్టిన పార్టీ వల్ల ఎవరికీ ఎలాంటి ప్రయోజనం ఉండదని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ వ్యాఖ్యానించారు.
- ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆయన, సోషల్ మీడియా వేదికగా ఒక వీడియోను విడుదల చేశారు. మిగతా 2లో

# మాతృభాష



విద్య విజ్ఞానాన్ని ప్రసాదిస్తుంది
విజ్ఞానం అనేది వినయాన్ని
వినయం యోగ్యతను
యోగ్యత అనేది ధనాన్ని
ధనం సర్వసౌఖ్యాలను ప్రసాదిస్తాయి
విద్య అనేది ఆ జన్మాంతం
మనల్ని అంటి పెట్టుకొని
మనకు అండగా నిలుస్తుంది
విద్య వల్లనే సమాజంలో
మనిషికి ఎంతో గౌరవ, మర్యాద,
ప్రతిష్ట దక్కుతుందని గ్రహించు!
విద్య అనేది మనిషికి
మూడో కన్ను లాంటిది
విద్య లేనివాడు వింత పశువు
అలాంటి విద్య మాతృభాషలో
అభ్యసించడం సమంజసం
భాష అనేది భావ వ్యక్తీకరణకు
తోడ్పడే సాధనం వంటిది
నోటితో చేసే ధ్వనుల యొక్క
రూపాన్ని భాషగా చెప్పవచ్చు
మాతృభాషలో విద్యా భోదన
జరిగినప్పుడే అభివృద్ధి జరుగును.

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు. చరవాణి :
9866179385



## ఈరోజు స్థానిక త్యాగరాజావీది లోని శ్రీ కళ్యాణవీరభద్ర స్వామి దేవస్థానములో రెడ్ సంస్థ



విజ్ఞాన్ దినపత్రిక: ఆద్వర్యంలో ఇన్నర్ వీల్ ఢ ఆంధ్రమహిళా మండలి వారి సహకారంతో 37 మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా డా రోహినమ్మ లి గారూ విచ్చేశారు లి కీ"విజయభాస్కర్ రెడ్డిలిగారి జ్ఞాపకార్థం వారి సతీమణి విద్యా గారు అందజేశారు . ఇంకా,ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు బి మాధురి గారు, సభ్యులు జానా సుధీర్ ,పల్లం వెంకటేశ్వర్లు,శ్రీనివాస ఆచారి పాల్గొన్నారు

## పాలిటెక్నిక్ ఫలితాల్లో "శ్రీ శివాని "విద్యార్థుల ప్రతిభ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పాలిటెక్నిక్ ఎంట్రన్స్



పాలిసెట్ 2026 ఫలితాల్లో గూడూరు పట్టణంలోని శ్రీ శివాని స్టడీ సర్కిల్ విద్యార్థులు 120 మార్కులకు గాను బి.వసంత కుమార్ 108 మార్కులు, కే వెంకట లోకేష్ 101 మార్కులు, డి వెంకట హర్షవర్ధన్ 89 మార్కులు, బి కావ్య 70 మార్కులు మరియు మొత్తం 23 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించినట్లు కరెస్పాండెంట్ శివకుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులని అభినందించారు. గూడూరు పట్టణంలోని శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు మునిమోహన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా శ్రీ వెంకటేశ్వర కన్సల్టెన్సీ వారు వ్యవహరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో ట్రెండ్ సెట్టర్ శ్రీ వివేకానంద కోచింగ్ సెంటర్ అని తెలియజేసిన పూర్వ కోచింగ్ సెంటర్ విద్యార్థి మరియు నూజివీడు విద్యార్థిని అమృత. 114/120 మార్కులతో జిల్లా రికార్డు.

నిన్న విడుదలైన ఆంధ్రప్రదేశ్ పాలీసెట్ 2026 ఫలితాలలో శ్రీ వివేకానంద కోచింగ్ సెంటర్ అనిర్వచనీయ విజయం. 114/120 మార్కులతో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ రంగంలో ట్రెండ్ సెట్ చేసిన శ్రీ వివేకానంద కోచింగ్ సెంటర్. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోచింగ్ సెంటర్ పూర్వ విద్యార్థిని మరియు ×××ు నూజివీడు విద్యార్థిని అమృత గారు మాట్లాడుతూ " స్థాపించిన మూడు



సంవత్సరాల కాలంలోనే రాష్ట్రస్థాయిలో 114,100,99,98,97,96.... మార్కులతో సంచలనం. పరీక్షకు హాజరైన 41 మంది విద్యార్థులు. 41 మంది విద్యార్థులకు రాష్ట్ర ర్యాంకులతో అద్భుతమైన విజయం సాధించారు అన్నారు. వెంకటేష్ అనే విద్యార్థి 114/120 మార్కులు సాధించారు అన్నారు. విద్యార్థుల అకుంఠిత దీక్ష, ఉపాధ్యాయుల ప్రోత్సాహం వలనే ఈ విజయం సాధ్యమైంది అన్నారు. ఒక ప్రణాళిక బద్ధంగా తరగతులు నిర్వహించడం అదేవిధంగా మోక్ టెస్ట్ లు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు పరీక్ష మీద అవగాహన రావడం ద్వారా విజయం సాధించవచ్చు అన్నారు. ఈ సందర్భంగా కోచింగ్ సెంటర్ కన్వీనర్ మల్లికార్జున గారు మాట్లాడుతూ " ఈ విజయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు, మా కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయులకు విద్యార్థులకు అంకితమిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు మా మీద ఉంచిన నమ్మకానికి ధన్యవాదాలు తెలియజేశారు. మా కోచింగ్ సెంటర్ నందు ఒక ప్రణాళికా బద్దంగా కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని అందువల్లనే ఇంతటి అద్భుతమైన విజయాన్ని సాధించగలిగామన్నారు. విద్యార్థులు ముమ్ముందు తమ జీవితాల్లో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయులు దయాకర్ హరికృష్ణ రేఖ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి కలికియానాది రెడ్డి బాటలో మాజీ ఎమ్మెల్యే రామి రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి

బడుగు బలహీన వర్గాల అండగాఉండే యానాది రెడ్డి
ఆశయాలను కొనసాగిస్తాం . యానాది రెడ్డి కి ఘనంగా నివాళులర్పించిన.
మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి



కావలి విజ్ఞాన్ పత్రిక రిపోర్టర్ కావలి కలిగితరాయి, మాజీ ఎమ్మెల్యే మాజీమంత్రి కలికియానాది రెడ్డి కావలి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో , వైసిపి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సూచనలు మేరకు పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన మాజీ శాసనసభ్యులు , మాజీ మంత్రి కలిగి అనాధ రెడ్డి 20వ వర్ధంతి వేడుకలు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే వైసీపీ కావలి నియోజకవర్గం ఇంచార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మరియు వైసీపీ శ్రేణులతో కలిసి ముందుగా కలికి యానాది రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. తర్వాత వారు మాట్లాడుతూ... కావలికి దిక్సూచి కావలి కలిగితురాయి కలిగి యానాది రెడ్డి అని వారికి కితాబు ఇచ్చారు . పార్టీలకు అతీతంగా యానాదిరెడ్డి వర్ధంతి వేడుకలు జరగటం మంచి శుభ పరిణామమని . కావలి పట్టణాన్ని మరియు జలదంకి మండలంలో కొన్ని గ్రామాలను అభివృద్ధి చేసి పురోగతి బాట వైపు నడిపించిన ఘనత కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కలికి యానాది రెడ్డి గారిదేనని మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ఎంతోమంది యువకులకు రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన ఘనత వారిదేనని వారి తరువాత తాను రాజకీయాల్లోకి



ప్రవేశించినట్లు అటువంటి మహోన్నత వ్యక్తి గురించి వారి జ్ఞాపకాలతో అనుబంధం ఉన్న అనేకమంది అభిమానులు కార్యకర్తలు వివిధ ప్రాంతాల నుంచి నేడు ఈ కార్యక్రమానికి విచ్చేసినందుకు వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన వైసీపీ పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి వారి మిత్ర బృందాన్ని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అభినందించారు. కలికియానాద్ రెడ్డి సేవలు కావలి పట్టణం లో ఉన్న ప్రతి ఒక్క పౌరుడు గుర్తుంచుకోవలసిన ఆవశ్యకత ఉందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. కావలి వైసిపి శ్రేణుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా యానాది రెడ్డి అభిమానులు మిత్రులు బంధువులు, వైసీపీ శ్రేణులు విస్తృతంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు అద్దంకి ప్రభాకర్, వెంకట్రావు, అధిక సంఖ్యలో వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## పాత్రికేయుల పిల్లలకు సన్మానం



విజ్ఞాన్ దినపత్రిక కృష్ణా జిల్లా ప్రతినిధి :ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన మన పెనమలూరు నియోజకవర్గ విలేఖర్ల పిల్లలకు కుటుంబ సమేతంగా తోటి విలేఖర్లు అందరూ కలిసి అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసారు... కార్యక్రమం లో భాగంగా విద్యార్థులను సత్కరించి, తల్లితండ్రులకు గర్వకారణం గా నిలిచిన పిల్లలకు అభినందనలు తెలిపారు.. పదవ తరగతి ఫలితాల్లో ఉయ్యురు కు చెందిన వీర్ల రఘువరన్ 597 మార్కులు,రాయపూడి చాతుర్య 592 మార్కులు మరియు కంకిపాడు కి చెందిన గంగనపల్లి భవ్యశ్రీ 573 మార్కులు సాధించడం విశేషం..

## అంగన్వాడీ పిల్లల్లో స్వీయ అవగాహన పెంపొందించాలి



విజ్ఞాన్ దినపత్రిక కృష్ణా జిల్లా ప్రతినిధి , ఉయ్యూరు : అంగన్వాడీలకు వచ్చే కిశోర బాలబాలికలను తీర్చిదిద్దటం టీచర్ల ముఖ్య ఉద్దేశం అని వారిలో స్వీయ అవగాహటన కలిగించేలా చూడాలని అంగన్వాడి సూపర్వైజర్ బేబీ సరోజినీ అన్నారు. మంగళవారం మండలంలోని ఆకునూరు గ్రామంలో ఏర్పాటు చేసిన కిషోర్ బాలబాలికలకు బాలకిషోరంపై శిక్షణా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలబాలికలను రెండు విడివిడి గ్రూపులుగా చేసి తీర్చిదిద్దాలని, విషయ, వస్తు, విద్యా గుర్తింపు పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని పసివయసులోనే వారు స్వీయ అవగాహన కలిగి ఉండటం వల్ల జీవన నైపుణ్యాన్ని పెంపొందించుకుంటారని సూచించారు. గ్రామ మహిళ శిశు సంక్షేమ కార్యదర్శి సులోచన మాట్లాడుతూ ఆడపిల్లలు ఆత్మవిశ్వాసంతో మెలగాలని తద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని సూచించారు ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. ఫోటో ప్రసంగిస్తున్న బేబీ సరోజిని

## (ఫొటో- ఉయ్యూరు పీహెచ్సీ ఎదుట నిరసన తెలుపుతున్న ఆశావర్కర్లు)

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి
విజ్ఞాన్ దినపత్రిక కృష్ణా జిల్లా ప్రతినిధి ఉయ్యూరు



అపరిష్కృతంగా ఉన్న ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి బి రాజేశ్ అన్నారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ, ఆశ వర్కర్ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చినఓగిరాల, ఉయ్యూరు పీహెచ్సీల ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. సమస్యలు వెంటనే పరిష్కరించి డిమాండ్లు ఆమోదించాలని నినాదాలు చేశారు.

## అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం దుప్పుతూరు గ్రామశీ సందర్శించిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కరణం ధర్మశ్రీ

రాశీబిల్లి మండల విజ్ఞాన పత్రిక రిపోర్టర్ కొట్నీ బాబురావు.దుప్పుతూరు
నిర్వాసితులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అండగా నిలిచారు



విజ్ఞాన్ దినపత్రిక : బాండెక్స్ యాజమాన్యం వారు దుప్పుతూరు గ్రామ కంటానికి అనగా గ్రామానకి సంబంధించి నష్టపరిహారంచెల్లించకుండా, అడ్డగోలుగా, అక్రమంగా,గ్రామానికి అడ్డంగా ప్రహరీ నిర్మాణం చేయడం చాలా నేరంల్యాండ్ అక్వరీ చేసినప్పుడు, గ్రామంలో ఉన్న జిరాయతీ భూమి తీసుకున్నప్పుడు ప్రతి ఇంటికి హౌస్ ఒథవ ఇంటి స్థలం ఇస్తామన్నారు...ఇంతవరకు హౌస్ సైట్ కేటాయించలేదు ప్రతి ఇంటికి, ప్రతి కుటుంబానికి ఉద్యోగం ఇస్తామన్నారు ఇవ్వలేదు ఇప్పుడు గ్రామం వుంటుండగా, దుప్పుతూరు ప్రజలు నివసిస్తుండగా గ్రామం 3 దిక్కులు ప్రహరీ నిర్మాణం చేయడం ఘోరం, నేరం ఒక పక్కా పొల్యూషన్ బారినపడి కాలుష్యం వలన ప్రజలు రోగాలు బారినపడి ప్రజలు చనిపోతుంటే నిమ్మకి నీరు ఎత్తునట్లు యాజమాన్యం చలించకపోవడం చాలా దారుణశీ గ్రామాన్ని తరలించకుండా ప్యాకేజీ అమలుచేయకుండా 22 ఇయర్స్ నుండి ఇబ్బందులు గురి అవుతున్నా ప్రజల సమస్యలు పరిష్కరించకుండా అన్యాయంగా కేసులు వారిపై నెట్టడం. గ్రీనరీ ఏరియా కోసం కొంత భూమిని కేటాయించినా ఇంతవరకు చెట్లు నాటక పోవడం మరింత బాధాకరం. ఈవన్నీ ప్రశ్నిస్తుంటే అక్రమంగా 60 మందిని అరెస్ట్ చేయడం టీడీపీ పభుత్వం అండతో, పోలీస్ బలగాంతో 15గంటలూ జిల్లా అంతా తిప్పడం,అన్యాయంగా కేసులు పెట్టడాన్ని ఖండిస్తూ దుప్పుతూరు ప్రజలకు సంఘీభావం తెలిపేందుకు విచ్చేసిన



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ మంత్రివర్యులు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ చోడవరం నియోజకవర్గం సమన్వయకర్తబి గౌ.శ్రీ.గుడివాడ అమర్నాథ్ మాజీ ప్రభుత్వ విప్ సభ్యులు,యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్తబిగౌ.శ్రీ.కరణం ధరశ్రీ వైఎస్ఆర్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తబి...గౌ.శ్రీ.బొడ్డేడ ప్రసాద్ ...వైఎస్సార్సీపీ శాసనమండలి సభ్యురాలు,రాష్ట్ర మహిళా విభాగ అధ్యక్షురాలుశ్రీమతి శ్రీ.వరుదు కళ్యాణి మాజీ శాసనసభ్యులు పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయకర్త గౌ.శ్రీ.కంబాల జోగులు అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు శ్రీమతి.శ్రీ.శోభా హైమావతి మాజీ పార్లమెంట్ సభ్యురాలు నర్సీపట్నం నియోజకవర్గం పరిశీలకులు శ్రీమతి.శ్రీ. భీశెట్టీ సత్యవతి మాజీ ఎంపీపీ జజుజ సభ్యులు.గౌ.శ్రీ.బొద్దేపు గోవింద .ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ నాలుగుమండలాల మండలంపార్టీఅధ్యక్షులు,జెడ్పీటీసీలు, ఎంపీపీలు,ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, సీనియర్ నాయకులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు,గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు

## ఉదయగిరి పట్టణంలో దాహార్తి తీర్చడానికి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి సంబంధించి అంచనా



విజ్ఞాన్ దినపత్రిక :వ్యయం ఎన్ని లీటర్ల కెపాసిటీ కావాలి తదితర వివరాలతో సమగ్ర ప్రణాళిక రూపొందించి నివేదిక అండచేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తో కలిసి ఇరిగేషన్ అధికారులు, నియోజకవర్గ వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ లేవనెత్తిన పలు అంశాలపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఇరిగేషన్ కెనాల్స్ ఏర్పాటులో అవసరమైన ల్యాండ్ ఎక్విజిషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని అంతేకాకుండా పరిపాలన అనుమతులు విషయంలో జాప్యం ఉండకూడదని అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా, జాతీయ ఉపాధి హామీ పథకం, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారి, తదితర శాఖల అధికారులతో వివరంగా సమీక్షించి నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. నియోజకవర్గానికి సంబంధించి మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టును లక్ష్యాలు గనుగుణంగా మంజూరు చేయడం జరుగుతుందని దరఖాస్తు చేసుకున్న వాళ్లకి సబ్సిడీ కూడా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గం శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం బాగా వెనుకబడిన ప్రాంతమని, మెట్ట ప్రాంతం అని త్రాగునీటికి, తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఈ విషయమై ఆయా శాఖ అధికారులు జిల్లా అధికారులు మరియు జిల్లా కలెక్టర్ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. నియోజకవర్గంలో ఉత్తమవుతున్న తాగునీటి సాగునీటి మరియు విద్యుత్ లైన్మెన్లు విద్యుత్ సరఫరా అంతరాయాలను తొలగించే విధంగా అధికారులు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారి దేశీ నాయక్,గ్రాముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీధర్ రెడ్డి, నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్, ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి పావని, డిపిఓ వసుమతి, డి ఎఫ్ ఓ హుస్సేన్ , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వంశీకృష్ణ, కేశవర్ధన్ రెడ్డి మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.......

## దర్శకుడు పిసి ఆదిత్య కు దాసరి నారాయణరావు స్మారక పురస్కారం

అభినందనలు తెలిపిన డా.పాదర్తి



కావలి, విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ :నిత్య ప్రయోగశీలి విలక్షణ దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్య కు మే నాలుగో తేదీ దాసరి నారాయణరావు 79వ జయంతి సందర్భంగా దాసరి స్మారక పురస్కారం అందజేశారు.. దాసరి తన30 సంవత్సరాల ప్రయాణంలో 100 సినిమాలకు దర్శకత్వం వహించి ప్రపంచ రికార్డు సృష్టించారు.. దాసరి స్ఫూర్తితో.. విలక్షణ దర్శకుడు నిత్య ప్రయోగశాలి డాక్టర్ పిసి ఆదిత్య100 రోజుల్లో 100 చిత్రాలకు దర్శకత్వం వహించి ప్రపంచ రికార్డు సృష్టించారు. అంతేగాక సింగపూర్ యూనివర్సిటీ వారు ఇచ్చిన గౌరవ డాక్టరేట్ ను దాసరి చేతుల మీదుగా ఆదిత్య అందుకోవడం విశేషం... నేడు దాసరి 79వ జయంతి సినీ రంగానికి డైరెక్టర్స్ డే.. ఈ సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన టాలీవుడ్ దాసరి ఫిలిం ఫెస్టివల్ లో సంస్థ నిర్వాహకులు కే.మోహన్ ఆధ్వర్యంలో జరిగిన అవార్డుల ప్రధాన భాగంగా దాసరి స్మారక పురస్కారాన్ని దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్య కు మరోదర్శకుడు చంద్ర మహేష్, సీనియర్ నటుడు ఘర్షణ శ్రీనివాస్ తదితరులు అందజేసి ఆదిత్యను అభినందించారు.. కీర్తి రెడ్డి క్రియేషన్స్ బ్యానర్ పై దర్శకనిర్మాత డాక్టర్ రావుల మోహన్ రెడ్డి నిర్మించిన సంచలనాత్మక లఘు చిత్రం తెరపై కనిపించే ఏకైక పాత్ర వంతులో డాక్టర్ పి సి ఆదిత్య అసమాన నటనకు ముగ్ధులైన అతిధులు దాసరి స్మారక పురస్కారశీఅందజేసి అభినందించారు... ఆదిత్య తన 30 సంవత్సరాల సినీ ప్రయాణంలో ఎందరో నూతన కళాకారులకు సాంకేతిక నిపుణులకు అవకాశాలు ఇచ్చి దాసరిగారి బాటలో పయనిస్తున్నారని నేడు దాసరి స్మారక పురస్కారానికి ఆదిత్య అర్హులని ప్రశంసించారు.. అవార్డు గ్రహీత ఆదిత్య స్పందిస్తూ దాసరి స్వర్గం నరకం చిత్రంలో అంతా కొత్త వారికి అవకాశం ఇచ్చారని అదే స్ఫూర్తితో త్వరలో నేను కూడా పూర్తిగా కొత్త వారితో అలాంటి చిత్రాన్ని నిర్మించి దాసరికి అంకితం ఇస్తానని హామీ ఇచ్చారు..

## గ్రామాలలో స్థానిక సమస్యల సత్వర పరిష్కారం పల్లె వీక్షణం ముఖ్య ఉద్దేశం

**అప్పసముద్రం గ్రామంలో అన్ని పెట్టేసి ఉన్నావా విద్యుత్ సమస్యలు మరియు పాత చెరువు ఆక్రమణ విషయమై అవసరమైన చర్యలు తీసుకుంటాం.**

**ఎలిమెంటరీ స్కూల్లో జూలై 12 నుంచి ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఉపాధ్యాయుల నియామకానికి చర్యలు.... జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల.**



విజ్ఞాన్ దినపత్రిక విజ్ఞాన్ దినపత్రిక పత్రికా ప్రకటన::-05/05/2026::- పల్లె వీక్షణం కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఉదయగిరి మండలం అప్పసముద్రం పల్లె వీక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు, పశువుల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్టెలు, అంగన్వాడి కేంద్రం, ప్రతి సేవా కేంద్రం మరియు మెడికల్ క్యాంపులను మినీ గోకులాన్ని పరిశీలించారు. గ్రామంలోని వీధులలో కలియ తిరుగుతూ గ్రామస్తులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆరి కొండ చినమాల కొండయ్య దివ్యాంగునకు ట్రై సైకిల్ మంజూరుకై సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నారాయణమ్మ కోరిన విధంగా పొలం అందించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారికి ఆయన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం అప్పసముద్రం సచివాలయం వద్ద గ్రామ సభను ఏర్పాటు చేసి గ్రామ సమస్యలను తెలుసుకోవడంతో పాటు ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ పల్లె వీక్షణం ముఖ్య ఉద్దేశం గ్రామంలోని సమస్యలను జిల్లా అధికారులతో కలిసి పరిశీలించి సాధ్యమైనంత మేరా అప్పటికప్పుడే పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవడం అని తెలిపారు. గ్రామస్తులు తెలిపిన పలు అంశాలపై స్పందిస్తూ ఆక్రమణకు గురైన పాత చెరువును క్షుణ్ణంగా పరిశీలించి సరైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా విద్యుత్ లైన్లు మరియు లైన్మెన్ ల సమస్యలు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులకు అదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అపసముద్రంలోని ప్రైమరీ పాఠశాలలో 1నుంచి ఐదు వరకు విద్యాబోధన చ నేర్పించే విధంగా అధ్యాపకులను నియమించే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారికి సూచనలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. నేషనల్ హైవే నుంచి పలు గ్రామాలకు వెళ్ళవలసిన సర్వీస్ రోడ్లు మరియు గ్రావెల్ రోడ్ల విషయమై అధికారులతో చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో చదువుకుంటూ ఉత్తమ ఫలితాలు సాధించిన పలువురు విద్యార్థులు వసంత కుమార్ రెడ్డి , నాగ వర్షిత తదితరులకు కలెక్టర్ చేత ప్రశంసా పత్రం అందజేయడంతో పాటు మెమొంటోల్లను కూడా అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి పావని, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వంశీకృష్ణ, కేశవర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి శ్రీధర్ రెడ్డి, డిపిఓ వసుమతి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ సత్యవాణి, ఐటీడీఏ పీవో శ్రీనివాసరావు, అనిమల్ హస్బంండ్రీ అధికారి రమేష్ నాయక్,, ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి ఏ పీ డి నాగరాజు కుమారి, డ్రామా పిడి శ్రీనివాస ప్రసాద్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ రాఘవేంద్ర, జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు మరియు మండల అధికారి సురేష్ కుమార్ మండల అధికారి మోహన్రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సాగును పరిశీలించారు....

## ఉదయగిరిలో జల వనరుల శాఖ సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల..!

**ఎమ్మెల్యే కాకర్ల, కలెక్టర్ హిమాన్షు శుక్లా అధ్యక్షతన కీలక చర్చలు..!**

విజ్ఞాన్ దినపత్రిక ఉదయగిరి మే 5న :ఉదయగిరి మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా పరిపాలన యంత్రాంగం ఆధ్వర్యంలో కీలకమైన జలవనరుల శాఖ సమీక్షా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీ హిమాన్షు శుక్లా అధ్యక్షత వహించగా, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని ప్రాంత అభివృద్ధికి సంబంధించిన అనేక ముఖ్య అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, ఉదయగిరి గత నాలుగు దశాబ్దాలుగా ఇక్కడి రైతులు ప్రధానంగా పసుపు పంటపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, అయితే సరైన రవాణా సదుపాయాలు లేకపోవడం వలన వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. గత ప్రభుత్వాలు ఈ కీలక సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యాయని పేర్కొంటూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బండగానిపల్లి ఘాట్ రోడ్ నిర్మాణానికి కట్టుబడి ఉందని తెలిపారు. త్వరలోనే ఈ రహదారి నిర్మాణ పనులు ప్రారంభించి, రైతులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, ఉదయగిరి నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయాధారిత ప్రాంతమని గుర్తుచేస్తూ, సాగునీటి సమస్యల పరిష్కారం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొన్నారు. ప్రస్తుతంలో కొనసాగుతున్న ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసి, రైతులకు నిరంతర సాగునీటి సరఫరా అందేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా సోమశిల ఉత్తర కాలువను మరింత విస్తరించాల్సిన అవసరాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జలవనరుల శాఖ పరిధిలోని ఫేజ్-1, ఫేజ్-2 పనులు, అలాగే వెల్లిగొండ ప్రాజెక్ట్ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఎమ్మెల్యే సమగ్ర సమీక్ష నిర్వహించారు. గండిపాలెం ప్రాజెక్టులో పనిచేస్తున్న లస్కర్ల జీతభత్యాల సమస్యను కూడా ప్రస్తావించి, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇతర శాఖలకు సంబంధించిన అంశాల పైన విస్తృత చర్చ జరిగింది. పి.డి దోమా, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్, ఆర్డబ్ల్యూఎస్ శాఖ, హార్టికల్చర్ విభాగం తదితర శాఖల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై సమీక్షించారు. ప్రతి శాఖ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇటీవల బండగానిపల్లి గ్రామంలో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆ ప్రాంతంలో అవసరమైన మౌలిక వసతులు --- రహదారులు, విద్యుత్, త్రాగునీరు --- సమగ్రంగా కల్పించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. విద్యుత్ శాఖ ద్వారా సాయిపేట మరియు నందిపాడు ప్రాంతాలలో సబ్ స్టేషన్లు మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, దీని వల్ల స్థానికంగా విద్యుత్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ఇది రైతులకు మరియు సాధారణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని పేర్కొన్నారు. సమావేశం ముగింపు సందర్భంగా కొందరు స్థానిక నాయకులు ఎండాకాలంలో త్రాగునీటి కొరతపై తమ సమస్యలను వెల్లడించారు. దీనిపై స్పందించిన అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని హామీ ఇచ్చారు.

## గాజులపల్లె వారి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల..!



విజ్ఞాన్ దినపత్రిక సీతారామపురం మే 5న :సీతారామపురం మండలం, గంధంవారిపల్లె గ్రామంలో గాజులపల్లె చంద్రారెడ్డి భారతి దంపతుల కుమారుడుగోవర్ధన్ రెడ్డి - మౌనిక వివాహ మహోత్సవ రిసెప్షన్ కార్యక్రమం గ్రామంలో అంగరంగ వైభవంగా, ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించబడింది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ శుభకార్యాన్ని మరింత వైభవంగా మార్చారు. ఈ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాభివృద్ధులతో నిండిపోవాలని ఆకాంక్షించారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధృవ బింబ పునః ప్రతిష్ట కుంభాభిషేకం

**ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ఆహ్వానం అందజేసిన ఆలయ కమిటీ సభ్యులులి..**



కావలి, విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ :నెల్లూరు జిల్లా, కావలి కచ్చేరిమిట్టలో ఉన్న ప్రసిద్ధ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధార్మిక వైభవానికి ప్రతీకగా నిలిచే ధృవ బింబ పునః ప్రతిష్ట కుంభాభిషేక కార్యక్రమాలు ఈ నెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు,వేదపారాయణాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమానికి హాజరై స్వామివారి ఆశీస్సులు తీసుకోవాలని కోరారు .ఆహ్వానాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, తప్పకుండా కార్యక్రమానికిహాజరవుతానని తెలియజేశారులి దేవస్థాన అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారుఈ కార్యక్రమంలో తిరువీధి వీర బ్రహ్మయ్య,నరహరి హరిబాబు వార్డు ఇంచార్జ్ చెన్నంశెట్టి పెంచలయ్య,హనుమకుమార్,ఆలయ అర్చకులు బుర్రా శేషాచార్యులు, ఆవుల మంద శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారులి..

## మంచి మనసు చాటుకున్న మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి

**ఆరోగ్యం బాగోలేని వ్యక్తికి రెండు లక్షలు వైద్య సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే**



కావలి విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ :కావలి రూరల్ మండలం ఒట్టూరు గ్రామానికి చెందిన సింగోటి రాజేష్ 21 కు ఆకస్మికంగా బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది. చికిత్స కోసం వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ, వైద్య ఖర్చులను భరించే ఆర్థిక స్తోమత లేక కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి రాజేష్ కుటుంబ పరిస్థితిని ఫ్లకార్డుల ద్వారా తీసుకెళ్లారు. కుటుంబం ఎదుర్కొంటున్న కష్టాలను గమనించిన జగన్ వెంటనే స్పందించి, కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి విషయం తెలియజేసి అవసరమైన ఆర్థిక సాయం అందించాలని సూచించారు. జగన్ సూచనల మేరకు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించారు. సింగోటి రాజేష్ తండ్రి ప్రసాద్‌ను, ఒట్టూరు గ్రామ నాయకులను పిలిపించి, రాజేష్ చికిత్స నిమిత్తం రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సాయం అందడంతో కుటుంబ సభ్యులకు కొంత ఊరట లభించింది. తన కుమారుడి ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకుని కష్టకాలంలో అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి, తమ సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి రాజేష్ తండ్రి ప్రసాద్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కష్టసమయంలో అందిన ఈ ఆర్థిక సాయం తమ కుటుంబానికి పెద్ద భరోసా కలిగించిందని, రాజేష్ కోలుకోవాలని గ్రామస్తులు కూడా ఆకాంక్షిస్తున్నారు.

## కార్ల్ మార్క్స్ ఆశయాలను ముందుకు తీసుకెళదాం

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్. ప్రభాకర్ పిలుపు**

**గూడూరులో ఘనంగా కార్ల్ మార్క్స్ 208వ జయంతి వేడుకలు**



విజ్ఞాన్ దినపత్రిక గూడూరు : మహనీయుడు కార్ల్ మార్క్స్ ఆశయాలను ముందుకు తీసుకెళదామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్. ప్రభాకర్ అన్నారు. గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం కార్ల్ మార్క్స్ 208వ జయంతిని పురస్కరించుకొని గూడూరు సీపీఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ చరిత్ర గతిని నిర్ణయించేవి ఆర్థిక పరిస్థితులే కానీ రాజకీయ మత, సాంస్కృతిక పరిస్థితులు కావని చెప్పిన గొప్ప తత్వవేత్త కార్ల్ మార్క్స్ అన్నారు. కమ్యూనిజం, మార్క్సిజం, సామ్యవాదం, భౌతిక వాదం అన్నిటికీ మూలం కార్ల్ మార్క్స్ సిద్ధాంతాలన్నారు. కార్ల్ మార్క్స్ గొప్ప తత్వవేత్త, ఆర్థికవేత్త, సామాజికవేత్త, పాత్రికేయుడు, సోషలిస్టు విప్లవకారుడు అన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థలోని అంతర్గత సమస్యలు స్వయం వినాశనానికి దారితీసి, దాని స్థానంలో కొత్త వ్యవస్థ సామ్యవాదం ఏర్పడుతుందని 180 ఏళ్ల ముందే ఊహించిన గొప్ప తత్వవేత్త మార్క్స్ అన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థలోని వర్గ వైరుధ్యాలు దాని అస్థిరతకు, సంక్షోభానికి గురయ్యే లక్షణానికి కొంత కారణమై క్రమంగా కార్మిక వర్గం వర్గ చైతన్యాన్ని సాధించడానికి దారితీస్తుందని మార్క్స్ ఊహించారన్నారు. పెట్టుబడిదారి వ్యవస్థ స్థానంలో కార్మిక, కర్షక వర్గంతో ప్రజాస్వామ్యం సాధ్యమని భావించి ఆ దిశగా పోరాడిన మహోన్నతుడు కార్ల్ మార్క్స్ అన్నారు. కార్ల్ మార్క్స్ రచించిన దాస్ కాపీటల్ ప్రపంచ ప్రసిద్ధి గాంచిందన్నారు. కార్ల్ మార్క్స్ , ఎంగెల్స్ తో కలిసి కమ్యూనిస్ట్ పార్టీ ప్రణాళిక ను రచించారని, ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిజం వ్యాప్తికి దోహదపడిందని తెలిపారు. కమ్యూనిస్ట్ పార్టీ ప్రణాళిక సామ్రాజ్య వాదానికి, పెట్టుబడి దారి విధానానికి గొడ్డలి పెట్టులా, కార్మిక వర్గానికి మార్క్స్ వ్రాసిన ప్రణాళిక అన్ని విధాలుగా దిక్సూచి లా మారిందన్నారు. నేటి యువత మార్క్స్ ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి. శశి కుమార్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా, చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, అన్వేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు రిజ్వాన్, అర్షద్, దీవెన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహానాడును విజయవంతం చేస్తాం-మంత్రి నారాయణ



విజ్ఞాన్ దినపత్రిక టీడీపీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పసుపు పండుగకు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం లోని ఇఫ్కో కిసాన్ సెజ్ ముస్తాబౌతోంది. భూమి పూజ ఏర్పాట్ల పనులను రాష్ట్ర దేవాదాయ,పురపాలక శాఖా మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి,డాక్టర్ పొంగూరు నారాయణ,ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,స్థానిక ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి లు మంగళవారం పరిశీలించారు. మహానాడు ఏర్పాట్లపై ఏంఎల్ఏలు,టీడీపీ ముఖ్యనాయకులతో కలిసి సమీక్షించారు. సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మార్లాడారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో నెల్లూరులో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహిస్తోందని తెలిపారు. ఇందుకోసం కోవూరు నియోజకవర్గంలో 2,200 ఎకరాల భూమి ఉన్న ఇఫ్కో కిసాన్ సెజ్ స్థలాన్ని ఎంపిక చేశామన్నారు. ఇది జాతీయ రహదారి పక్కనే ఉండటం వల్ల పార్కింగ్ , ట్రాఫిక్ సమస్యలు ఉండవని పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఈ వేదిక వద్ద మహానాడు ఏర్పాట్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే వంద ఎకరాలకు పైగా స్థలాన్ని శుభ్రం చేశామని వెల్లడించారు. ఈ ప్రధానంగా మహానాడులో ప్రజల అవసరాలు, సంక్షేమ పథకాలు,అభివృద్ధి,కార్యకర్తల క్షేమం గురించి చర్చించి కీలక తీర్మానాలు చేస్తారని తెలిపారు. జిల్లాలోని నాయకులు,కార్యకర్తలు,పార్టీ అభిమానులను సమన్వయ పరిచి సమిష్టి కృషితో మహానాడును విజయవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ కావ్య కృష్ణ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్ ,నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,రాష్ట్ర సివిల్ సప్లయిస్ డైరెక్టర్ పట్టాభి రామిరెడ్డి,కనీస వేతనాల చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి,మాజీ మునిసిపల్ చైర్పర్సన్ అనురాధ,మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి స్థానిక టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## పేదల ముంగిటకే 'నారాయణ' వైద్యం మంత్రి నారాయణ సేవా సంకల్పం

**రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యం**

**అమేథీ తరహాలో నెల్లూరులో సేవా యజ్ఞం.**

**వెలుగులు నింపుతున్న ఉచిత వైద్య శిబిరాలు.**



నెల్లూరు నగరంలో పేద ప్రజల ఆరోగ్యంపై రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. తాజాగా 51వ డివిజన్ కపాటిపాలెంలో నిర్వహించిన 'నారాయణ నేత్రజ్యోతి' నారాయణ దంత సురక్ష' వైద్య శిబిరాలను మంత్రి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ పేద ప్రజలు వైద్యం కోసం ఆస్పత్రుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నేరుగా వారి ముంగిటకే మెరుగైన చికిత్స అందించాలనే సంకల్పంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. గత రెండు నెలల్లోనే 40 ప్రాంతాల్లో శిబిరాలు నిర్వహించి 6,100 మందికి కంటి పరీక్షలు, 2,600 మందికి దంత పరీక్షలు నిర్వహించగా, ఇప్పటికే 3,600 మందికి ఉచితంగా కళ్లద్దాలను



పంపిణీ చేశామని తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి 25,000 మందికి, వచ్చే ఏడాది నాటికి జిల్లా వ్యాప్తంగా మొత్తం 50,000 మందికి ఉచితంగా ఆపరేషన్లు, చికిత్సలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. రూపాయి ఖర్చు లేకుండా శ్రామికులు, మహిళలకు వైద్యం అందించడమే ఈ శిబిరాల ఉద్దేశమని తెలిపారు.?జిల్లా చరిత్రలో స్వాతంత్ర్యానంతరం ఇంతటి భారీ స్థాయిలో ఉచిత వైద్య సేవలు అందించడం ఇదే తొలిసారి అన్నారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మంత్రి నారాయణ సేవలను గతంలో అమితాబ్ బచ్చన్ చేపట్టిన సేవా కార్యక్రమాలతో పోల్చారు. త్వరలో మరిన్ని సేవా కేంద్రాల ఏర్పాటు ద్వారా పేదలకు నాణ్యమైన ఆరోగ్యాన్ని అందిస్తామని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సుధా,రఫీ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి ఎం.ప్రశాంత్.డివిజన్ ప్రెసిడెంట్ కె.ప్రేమ్ ప్రశాంత్ ..స్థానిక టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలేజీ సర్కిల్ వద్ద ఆర్టీసీ వారు చలివేంద్రం ఏర్పాటు.. ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ.ఏ ఏమ్ ఏఫ్ సికిందర్

:నేడు పట్టణములో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ విభాగం వారు కాలేజీ సర్కిల్ వద్ద ప్రయాణికులకు అవసరమైన చల్లటి తాగునీరు కొరకు చలివేంద్రమును ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలేజీ సర్కిల్ వాజ్పేయి విగ్రహం వద్ద ప్రతిరోజు ప్రయాణికుల కొరకు ఉచిత మంచినీటి సౌకర్యమును కల్పించడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ చలివేంద్రం వల్ల ప్రజల యొక్క దాహార్తి తీరుతుందని తెలిపారు. అంతేకాకుండా బస్సులు కోసం నిరీక్షణ కొరకు తాగునీరు కొరకు వేరే చోటికి వెళ్లకుండా ఇక్కడే ఉన్న చలివేంద్రమును ఉపయోగించుకోవడం వలన దాహార్తి తీరుతుందని తెలిపారు. కావున ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేతన్న నేస్తం ద్వారా ప్రతి చేనేత కార్మికునికి 25 వేల రూపాయలు వెంటనే మంజూరు చేయాలి.. ఏపీ చేనేత కార్మిక సంఘం

:ప్రతి చేనేత కార్మికునికి నేతన్న నేస్తం పథకం ద్వారా 25 వేల రూపాయలు వెంటనే ప్రభుత్వం మంజూరు చేయాలని ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మే ఆరవ తేదీన జరగబోయే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు పట్టణంలోని పలు వార్డులలోని చేనేత కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు రమణ జే.వి, ఎస్హెచ్ .భాష ,గుంపు హరి, ఎ.ఖాదర్ భాష ,వెంకటస్వామి, సన్నప్పయ్య ,తదితరులు వార్డులలోని కార్మికుల ఇళ్ల వద్దకెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకమునకు చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, హామీల నెరవేర్చ వరకు చేనేత కార్మిక సంఘం తరపున ప్రతి కార్మికుడు పోరాటాలకి రావాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకమునకు ప్రతి చేనేత కార్మికునికి ప్రతి సంవత్సరం 25 వేల రూపాయలు నేతను నేస్తం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగినదని, అదే విధంగా చేనేత పరిశ్రమకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం చేనేతకు 2000 కోట్ల రూపాయలు కేటాయించాలని, చేనేత పై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని ,చేనేత కార్మికులకు మూడు సెంట్లు స్థలం కేటాయించి, మగ్గం షెడ్డుతో కూడిన ఇల్లు నిర్మించి ఇవ్వాలని, సొంత స్థలం ఉన్న చేనేత కార్మికులకు ఇళ్ల నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు ఉచితంగా ఇవ్వాలని ,ధర్మవరంలో ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, తదితర అనేక రకాల డిమాండ్ల సాధనకై మే 6వ తేదీన జరగబోయే సదస్సుకు ప్రతి ఒక్క చేనేత కార్మికుడు హాజరై సదస్సును జయప్రదం చేయాలని వారు ఈ సందర్భంగా కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిల్లల మరి బాలకృష్ణ ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి హాజరవుతున్నారని వారు తెలిపారు.

## బీజేపీ విజయ పై ధర్మవరం లో ఘనంగా బైక్ ర్యాలీ

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాల్లో ఘన విజయాన్ని సాధించిన సందర్భంగా, ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసిన నేపథ్యంలో, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి,ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం ఆధ్వర్యంలో, ధర్మవరం మార్కెట్ యార్డ్ నుండి ధర్మవరం కాలేజ్ గ్రౌండ్ వద్ద ఉన్న అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, పార్టీ శ్రేణులు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బీజేపీ జెండాలతో నినాదాలు చేస్తూ ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి సర్కిల్ వద్దకు చేరుకున్న అనంతరం, భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పటాకులు కాల్చుతూ, మిఠాయిలు పంచుకుంటూ పార్టీ కార్యకర్తలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలు మరింత విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి, పారదర్శక పాలన, అవినీతి రహిత వ్యవస్థ పట్ల ప్రజలు చూపుతున్న మద్దతే ఈ ఎన్నికల్లో బీజేపీకి ఘన విజయాన్ని తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా పశ్చిమ బెంగాల్‌లో వచ్చిన విజయం చారిత్రాత్మకమని, సంవత్సరాలుగా కొనసాగుతున్న అవినీతి, అరాచక పాలనకు ప్రజలు గట్టి సమాధానం ఇచ్చారని అన్నారు. అస్సాంలో బీజేపీ మళ్లీ విజయం సాధించడం ద్వారా ప్రజలు స్థిరత్వం, అభివృద్ధి పట్ల ఉన్న విశ్వాసాన్ని మరోసారి నిరూపించారని తెలిపారు. అలాగే పుదుచ్చేరిలో ఎన్డీఏ కూటమి విజయం సాధించడం కేంద్ర ప్రభుత్వ విధానాలకు ప్రజలు ఇచ్చిన మద్దతుకు నిదర్శనమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ప్రజల సేవలో ముందుకు సాగుతూ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు, వివిధ మోర్చల అధ్యక్షులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.